మన ప్రజా ప్రతినిధి
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
తెలుగు దినపత్రిక
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :273 బుధవారం జులై 29 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# ఢిల్లీ పోలీసులకు ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు

- జంతర్ మంతర్ లాఠీచార్జ్‌పై సీరియస్
- నీట్-యూజీ నిరసనల ఘటనను సుమోటోగా స్వీకరించిన కమిషన్
- సీసీటీవీ దృశ్యాలు సమర్పించాలని అధికారులకు ఆదేశం
- రెండు వారాల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఢిల్లీ పోలీసులకు సూచన
- విద్యార్థుల హక్కుల పరిరక్షణపై దృష్టి సారించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్






న్యూఢిల్లీ, జూలై 28 (మనప్రజాప్రతినిధి): నీట్-యూజీ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంపై నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన పోలీసుల లాఠీచార్జ్ ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ స్వయంగా జోక్యం చేసుకుంది. విద్యార్థులపై బలప్రయోగం జరిగిన తీరును అత్యంత తీవ్రంగా పరిగణించిన కమిషన్, దీనిపై సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించింది. నీట్-యూజీ పరీక్షలో పేపర్ లీకేజీ జరిగిందని ఆరోపిస్తూ పలువురు విద్యార్థులు, విద్యార్థి సంఘాలు జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టాయి. ఈ సందర్భంగా పరిస్థితులు ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు లాఠీచార్జ్ చేసినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన వీడియోలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు, వివిధ వార్తా కథనాలను పరిగణనలోకి తీసుకున్న ఎన్‌హెచ్‌ఆర్సీ ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించాలని నిర్ణయించింది.ఘటన జరిగిన సమయంలో అక్కడి సీసీటీవీ దృశ్యాలను వెంటనే భద్రపరచి కమిషన్‌కు సమర్పించాలని సంబంధిత అధికారులను ఎన్‌హెచ్‌ఆర్సీ ఆదేశించింది. నిరసన సమయంలో పోలీసుల చర్యలు చట్టబద్ధమైన విధానాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా, అనవసర బలప్రయోగం జరిగిందా అనే అంశాలను ఈ దృశ్యాల ఆధారంగా పరిశీలించనున్నట్లు స్పష్టం చేసింది. ఘటనకు సంబంధించిన అన్ని ఆధారాలను సమగ్రంగా సేకరించాలని కూడా సూచించింది. ఈ వ్యవహారంపై రెండు వారాల్లో పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని ఢిల్లీ పోలీసులకు కమిషన్ నోటీసులు జారీ చేసింది. లాఠీచార్జ్‌కు దారితీసిన పరిస్థితులు, పోలీసుల చర్యలు, విద్యార్థుల భద్రత కోసం తీసుకున్న చర్యలు, ఘటన అనంతరం చేపట్టిన చర్యలపై పూర్తి వివరాలు అందించాలని ఆదేశించింది. నివేదికను పరిశీలించిన అనంతరం అవసరమైతే తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని కమిషన్ తెలిపింది.ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతియుత నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు అని న్యాయ నిపుణులు గుర్తు చేస్తున్నారు. అలాంటి సందర్భాల్లో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై ఉన్నప్పటికీ, బలప్రయోగం చివరి మార్గంగా మాత్రమే ఉండాలని వారు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్‌ఆర్సీ జోక్యం ప్రాధాన్యం సంతరించుకుంది. నీట్-యూజీ పేపర్ లీకేజీ వ్యవహారం ఇప్పటికే దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది. ఈ పరిస్థితుల్లో జంతర్ మంతర్ ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్సీ చేపట్టిన విచారణతో వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. కమిషన్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సి వస్తే సంబంధిత అధికారులు తగిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు

## బిల్లుల క్లెయిమ్ ప్రక్రియపై పోలీసులకు ప్రత్యేక శిక్షణ
## డీజీపీ సి.వి. ఆనంద్

- జిల్లాల పర్యటనల్లో వెలుగుచూసిన నిధుల వినియోగ సమస్యలు
- బిల్లుల క్లెయిమ్ విధానంపై అవగాహన లోపమే ప్రధాన కారణం
- డీజీపీ కార్యాలయంలో 'శిక్షకులకు శిక్షణ' కార్యక్రమం ప్రారంభం
- శిక్షణతో నిధుల వినియోగంలో మెరుగుదలపై ఆశాభావం



2

## జైపాల్ రెడ్డికి సీఎం రేవంత్ నివాళి

- వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పుష్పాంజలి
- ఢిల్లీలోని అధికారిక నివాసంలో నివాళులర్పించిన ముఖ్యమంత్రి
- ఉత్తమ పార్లమెంటేరియన్ సేవలను స్మరించిన సీఎం



2

## తెలంగాణ స్ఫూర్తితో టీవీ అవార్డులు కోమటిరెడ్డి



- తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే లోగో, అవార్డుల రూపకల్పనకు ఆదేశం
- పి.వి. నరసింహారావు పేరు పరిశీలనలో ఉందన్న మంత్రి
- పారదర్శకంగా అవార్డు గ్రహీతల ఎంపికకు సూచనలు
- ప్రతిష్ఠాత్మకంగా తొలి టెలివిజన్ అవార్డుల నిర్వహణకు సన్నాహాలు

హైదరాబాద్, జూలై 28 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రంలో తొలిసారిగా ప్రవేశపెట్టనున్న టెలివిజన్ అవార్డులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా ఉండాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. టెలివిజన్ అవార్డుల రూపకల్పన, మార్గదర్శకాలు, ప్రత్యేక లోగో, అవార్డుల పేర్లు, ఎంపిక విధానం తదితర అంశాలపై టెలివిజన్ అవార్డుల కమిటీతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ముకుంద రెడ్డి, కమిటీ చైర్మన్, సభ్యులు, సంబంధిత అధికారులు

2

## రాష్ట్రపతి 'ఈ-ఉపహార్' మూడో విడత ప్రారంభం



- 300 రాష్ట్రపతి బహుమతుల ప్రజా వేలానికి శ్రీకారం
- ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు వేలం
- నాలుగేళ్ల పదవీకాలం పూర్తి సందర్భంగా ప్రారంభించిన ద్రౌపది ముర్ము
- వేలం ద్వారా వచ్చిన నిధులు సామాజిక సేవలకు వినియోగం

న్యూఢిల్లీ, జూలై 28 (మనప్రజాప్రతినిధి): రాష్ట్రపతిగా నాలుగేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 'ఈ-ఉపహార్' మూడో విడతను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రపతికి వివిధ సందర్భాల్లో అందిన 300 ప్రత్యేక బహుమతులను ప్రజా వేలానికి ఉంచుతున్నారు. ప్రజలు ఈ బహుమతులను ఆన్‌లైన్ ద్వారా వేలంలో పాల్గొని కొనుగోలు చేసే అవకాశం కల్పించారు.

2

## జార్ఖండ్‌లో 16 మంది మావోయిస్టుల లొంగుబాటు

- రెండు ఏకే-47లు సహా ఆయుధాల స్వాధీనం
- రూ.39 లక్షల రివార్డు ఉన్న ఆరుగురు కీలక సభ్యులు
- పునరావాసం కల్పిస్తామని జార్ఖండ్ డీజీపీ హామీ



2

# జైపాల్ రెడ్డికి సీఎం రేవంత్ నివాళి

మెదటి పేజీ తరువాయి



న్యూఢిల్లీ, జూలై 28 (మన ప్రజాప్రతినిధి): కేంద్ర మాజీ మంత్రి, ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో ఏర్పాటు చేసిన జైపాల్ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. దేశ రాజకీయాల్లో, పార్లమెంటరీ వ్యవస్థలో జైపాల్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో ప్రజాసేవకు అంకితభావంతో పని చేసిన జైపాల్ రెడ్డి దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ పార్లమెంట్‌లో తన వాగ్ధాటి, లోతైన అవగాహనతో అనేక అంశాలపై సమర్థవంతంగా తన అభిప్రాయాలను వినిపించిన నాయకుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచారని తెలిపారు.కేంద్ర మంత్రిగా పలు కీలక శాఖలను సమర్థవంతంగా నిర్వహించిన జైపాల్ రెడ్డి దేశాభివృద్ధికి విశేష కృషి చేశారని ముఖ్యమంత్రి కొనియాడారు. ప్రజా సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహన, నిబద్ధత, పారదర్శకత నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా ఆయనకు లభించిన గౌరవం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన రాజకీయ, ప్రజాసేవా జీవితంలోని విశేషాలను స్మరించు కున్నారు.దేశ రాజకీయాల్లో మేధావి నాయకుడిగా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి పార్లమెంటరీ సంప్రదాయాలను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించారని నాయకులు అభిప్రాయ పడ్డారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై ఆయనకు ఉన్న నిబద్ధత, విలువలతో కూడిన రాజకీయాలు నేటి ప్రజాప్రతినిధులకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి వంటి మహనీయుల ఆశయాలను కొనసాగించడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని ఈ సందర్భంగా పలువురు నాయకులు పేర్కొన్నారు. ప్రజాసేవే పరమావధిగా భావించి ఆయన నడిచిన మార్గం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని నివాళులర్పించిన నాయకులు అన్నారు. ఆయన సేవలను తెలంగాణ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచు కుంటారని పేర్కొన్నారు.

# బిల్లుల క్లెయిమ్ ప్రక్రియపై పోలీసులకు ప్రత్యేక శిక్షణ
## డీజీపీ సి.వి. ఆనంద్

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, జూలై 28 (మనప్రజాప్రతినిధి): వివిధ బడ్జెట్ కింద నిధులు మంజూరు కావడం లేదన్న జిల్లాల పోలీసు అధికారుల ఫిర్యాదుల నేపథ్యంలో బిల్లుల క్లెయిమ్ ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ తెలిపారు. జిల్లాల పర్యటనల సందర్భంగా పలువురు అధికారులు తమ శాఖలకు వివిధ బడ్జెట్ హెడ్స్ కింద నిధులు సకాలంలో అందడం లేదని తన దృష్టికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఈ సమస్యపై సమగ్రంగా పరిశీలించిన అనంతరం అసలు కారణాన్ని గుర్తించి తక్షణ చర్యలు చేపట్టామని వెల్లడించారు. ప్రధాన కార్యాలయానికి తిరిగి వచ్చిన తర్వాత నిర్వహించిన సమీక్షలో నిధుల కొరత కంటే బిల్లులను క్లెయిమ్ చేసే విధానం, వాటి అకౌంటింగ్ ప్రక్రియపై సరైన అవగాహన లేకపోవడమే ప్రధాన సమస్యగా తేలిందని డీజీపీ తెలిపారు. బిల్లులను ఏ విధంగా సమర్పించాలి, ఏ పత్రాలను జతచేయాలి, ఏ గడువులోపు క్లెయిమ్ చేయాలి వంటి అంశాలపై అనేక జిల్లాల్లో స్పష్టత లేకపోవడంతో నిధుల విడుదలలో జాప్యం చోటుచేసుకుంటోందని వివరించారు.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని డీజీపీ కార్యాలయంలో 'శిక్షకులకు శిక్షణ' కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సి.వి. ఆనంద్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే అధికారులు జిల్లాలకు వెళ్లి ఇతర సిబ్బందికి కూడా ఇదే అంశాలపై శిక్షణ అందించనున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధమైన విధానాన్ని అమలు చేసే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. శిక్షణలో బిల్లులను సమర్పించే విధానం, నిర్ణీత గడువులు, ఆర్థిక లావాదేవీల నమోదు, బిల్లుల పరిశీలన, ధృవీకరణ తదితర అంశాలను సవివరంగా వివరిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రతి బిల్లును సిద్ధం చేయడం, సమయానికి క్లెయిమ్ చేయడం ద్వారా నిధుల విడుదలలో జాప్యాన్ని నివారించవచ్చని అధికారులకు అవగాహన కల్పిస్తున్నారు. ఆర్థిక నిర్వహణలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం పెంపొందించడంపైనా ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు.పోలీసు శాఖలో ఆర్థిక వ్యవహారాలు సక్రమంగా నిర్వహించబడితే పరిపాలనా పనితీరు మరింత మెరుగుపడుతుందని డీజీపీ అభిప్రాయపడ్డారు. జిల్లాల స్థాయిలో ఎదురవుతున్న చిన్న చిన్న పరిపాలనా సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించడం ద్వారా శాఖ పనితీరును మరింత సమర్థవంతంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం శిక్షణతో పాటు నిరంతర పర్యవేక్షణ కూడా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం పూర్తయిన తర్వాత జిల్లాల నుంచి బిల్లుల సమర్పణ, క్లెయిమ్ ప్రక్రియలో గణనీయమైన మెరుగుదల కనిపిస్తుందని డీజీపీ సి.వి. ఆనంద్ ఆశాభావం వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో నిధుల వినియోగం, ఆర్థిక నిర్వహణ మరింత సమర్థవంతంగా సాగేందుకు ఇటువంటి సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలు కీలకంగా ఉపయోగపడతాయని తెలిపారు. అధికారులు నేర్చుకున్న విధానాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# తెలంగాణ స్ఫూర్తితో టీవీ అవార్డులు కోమటిరెడ్డి

మెదటి పేజీ తరువాయి



పాల్గొన్నారు. సమావేశంలో టెలివిజన్ అవార్డులకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంపై విస్తృతంగా చర్చించారు. అవార్డులకు ప్రత్యేక లోగో రూపకల్పన, వివిధ విభాగాల్లో అవార్డుల ప్రదానం, అవార్డు గ్రహీతల ఎంపిక విధానం, ప్రదానోత్సవ వేదికల ఎంపిక వంటి అంశాలపై కమిటీ సభ్యులు పలు సూచనలు చేశారు. రాష్ట్రంలో తొలిసారిగా నిర్వహించనున్న ఈ అవార్డులను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టెలివిజన్ రంగం ప్రజలకు అత్యధిక వినోదాన్ని అందించే శక్తివంతమైన మాధ్యమమని అన్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు టెలివిజన్ కార్యక్రమాలను ఎక్కువగా వీక్షిస్తున్న నేపథ్యంలో ఈ రంగంలో ప్రతిభ కనబరిచిన నటీనటులు, దర్శకులు, రచయితలు, సాంకేతిక నిపుణులు, సామాజిక సందేశాలతో కూడిన సీరియళ్లు, కార్యక్రమాలు, బాలల కార్యక్రమాలను రూపొందించే వారిని ప్రోత్సహించే విధంగా అవార్డులను రూపొందిస్తామని స్పష్టం చేశారు. టెలివిజన్ అవార్డులకు మాజీ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు పేరు పెట్టాలన్న కమిటీ సభ్యుల ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తానని మంత్రి వెల్లడించారు. బహుభాషా కోవిదుడిగా, దేశ ఆర్థిక సంస్కరణలకు పునాది వేసిన మహనీయుడిగా పి.వి. నరసింహారావు సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అలాంటి మహనీయుల పేర్లను అవార్డులకు పరిశీలించడంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు.టెలివిజన్ అవార్డులకు సంబంధించిన మార్గదర్శకాలు, లోగో, పేర్లు తదితర అంశాలను వీలైనంత త్వరగా సిద్ధం చేసి సమర్పించాలని కమిటీకి మంత్రి ఆదేశించారు. అవార్డుల పేరు, లోగో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయం, ప్రత్యేకతను ప్రతిబింబించేలా ఉండాలని స్పష్టం చేశారు. అవార్డు గ్రహీతల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా, నిష్పాక్షికంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కమిటీ చైర్మన్, సభ్యులకు సూచించారు. అవార్డుల నిర్వహణలో ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కీలక పాత్ర పోషించాలని మంత్రి పేర్కొన్నారు. అవార్డుల ప్రదానోత్సవానికి రెండు లేదా మూడు వేదికలను పరిశీలించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎఫ్‌డీసీ అధికారులను ఆదేశించారు. సమావేశంలో వచ్చిన అన్ని ప్రతిపాదనలను ముఖ్యమంత్రితో చర్చించిన అనంతరం టెలివిజన్ అవార్డులపై తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

# రాష్ట్రపతి 'ఈ-ఉపహార్' మూడో విడత ప్రారంభం

మెదటి పేజీ తరువాయి




ఈ ప్రజా వేలం ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5, 2026 వరకు కొనసాగనుంది. రాష్ట్రపతి భవన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో చారిత్రక, సాంస్కృతిక, కళాత్మక ప్రాధాన్యం కలిగిన ఎంపిక చేసిన బహుమతులను మాత్రమే వేలానికి అందుబాటులో ఉంచుతు న్నారు. దేశ నలుమూలల నుంచి ప్రజలు ఆన్‌లైన్ ద్వారా పాల్గొనేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.వేలం ద్వారా సమకూరే మొత్తం ఆదాయాన్ని పూర్తిగా సామాజిక సేవా కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు రాష్ట్రపతి భవన్ వెల్లడించింది. విద్య, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం వంటి ప్రజాహిత కార్యక్రమాలకు ఈ నిధులను ఉపయోగించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజాసేవతో పాటు సామాజిక బాధ్యతను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రాష్ట్రపతికి దేశ, విదేశాల నుంచి వివిధ సందర్భాల్లో అందిన విలువైన బహుమతులను ప్రజలకు చేరువ చేయడంతో పాటు వాటిని సామాజిక ప్రయోజనాలకు వినియోగించే ఉద్దేశంతో 'ఈ-ఉపహార్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గత రెండు విడతలకు మంచి స్పందన లభించగా, ఈసారి కూడా విశేష ఆదరణ లభిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా జరిగే ఈ వేలంలో ఆసక్తి ఉన్నవారు నిర్ణీత గడువులో నమోదు చేసుకుని పాల్గొనవచ్చు. వేలం ప్రక్రియ పూర్తిగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడుతుందని రాష్ట్రపతి భవన్ తెలిపింది. ప్రజలకు అరుదైన రాష్ట్రపతి బహుమతులను సొంతం చేసుకునే అవకాశంతో పాటు సామాజిక సేవలో భాగస్వాములు అయ్యే అవకాశాన్ని కూడా ఈ కార్యక్రమం కల్పిస్తోంది. రాష్ట్రపతిగా నాలుగేళ్ల పదవీకాలం పూర్తి సందర్భంగా ప్రారంభమైన 'ఈ-ఉపహార్' మూడో విడత ప్రజాసేవ, పారదర్శకత, సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలుస్తోంది. రాష్ట్రపతికి అందిన బహుమతులను ప్రజా వేలానికి ఉంచి, వాటి ద్వారా వచ్చిన నిధులను సమాజ సంక్షేమానికి వినియోగించడం దేశంలో ఆదర్శప్రాయమైన కార్యక్రమంగా నిలుస్తుందని అధికారులు పేర్కొన్నారు.

# జార్ఖండ్‌లో 16 మంది మావోయిస్టుల లొంగుబాటు

మెదటి పేజీ తరువాయి



రాంచీ, జూలై 28 (మన ప్రజాప్రతినిధి): జార్ఖండ్‌లో మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఐదుగురు మహిళలతో సహా మొత్తం 16 మంది మావోయిస్టులు మంగళవారం రాష్ట్ర రాజధాని రాంచీలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగుబాటు సందర్భంగా రెండు ఏకే-47 రైఫిల్స్‌తో పాటు పలు ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. లొంగిపోయిన వారిలో ఆరుగురిపై కలిపి రూ.39 లక్షల బహుమతి ప్రకటించబడినట్లు సీనియర్ పోలీసు అధికారులు వెల్లడించారు. వారిలో నిషేధిత మావోయిస్టు సంస్థ ప్రాంతీయ కమిటీ సభ్యుడు సంతోష్ మహతో అలియాస్ వాసుదేవ్ కూడా ఉన్నాడు. అతనిపై ఒక్కరిపైనే రూ.15 లక్షల రివార్డు ఉండగా, వివిధ పోలీసు స్టేషన్లలో మొత్తం 128 కేసులు నమోదై ఉన్నాయని అధికారులు తెలిపారు.ఈ లొంగుబాటును జార్ఖండ్ పోలీసులకు పెద్ద విజయంగా రాష్ట్ర డీజీపీ తదాష మిశ్రా అభివర్ణించారు. ముఖ్యంగా కీలక నాయకుడు సంతోష్ మహతో లొంగిపోవడం వల్ల మావోయిస్టు కార్యకలాపాలకు గట్టి దెబ్బ తగిలిందని ఆయన పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టబద్ధమైన పునరావాసం కల్పిస్తామని డీజీపీ హామీ ఇచ్చారు. సమాజంలో తిరిగి సాధారణ జీవితాన్ని గడిపేలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రాష్ట్రాన్ని నేరరహితంగా, శాంతియుతంగా మార్చేందుకు జార్ఖండ్ పోలీసులు కట్టుబడి పనిచేస్తున్నారని డీజీపీ స్పష్టం చేశారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తూ, లొంగుబాట్లను ప్రోత్సహించే కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

# జపాన్‌ను వణికించిన భారీ భూకంపం



టోక్యో, జూలై 28 (మనప్రజాప్రతినిధి): జపాన్ దక్షిణ ప్రాంతాన్ని మంగళవారం భారీ భూకంపం వణికించింది. క్యుషు ద్వీపంలోని కుమమోటో ప్రిఫెక్చర్‌లో రిక్టర్ స్కేలుపై 7.1 తీవ్రతతో భూకంపం సంభవించడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. భూకంపం అనంతరం జపాన్ వాతావరణ సంస్థ తక్షణమే తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు సముద్ర తీరాలకు దూరంగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు అత్యవసర సూచనలు చేశారు. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం సంభవించిన ఈ భూకంపానికి కుమమోటో నగర సమీప ప్రాంతమే కేంద్రంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. భూమికి సుమారు 10 కిలోమీటర్ల లోతులో ప్రకంపనలు నమోదయ్యాయని వెల్లడించారు. భూకంప తీవ్రత కారణంగా పలు ప్రాంతాల్లో భవనాలు బలంగా కంపించగా, ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. మొదటిసారిగా ప్రకంపనలు సంభవించిన వెంటనే అత్యవసర హెచ్చరిక వ్యవస్థ పనిచేసి ప్రజలను అప్రమత్తం చేసింది.భూకంపం ప్రభావంతో అరియాకే, యత్సుషిరో సముద్ర తీర ప్రాంతాల్లో సుమారు ఒక మీటర్ ఎత్తున అలలు ఎగిసిపడే అవకాశం ఉందని జపాన్ వాతావరణ సంస్థ హెచ్చరించింది. సముద్రతీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు వెంటనే ఎత్తైన ప్రాంతాలకు తరలిపోవాలని

# ప్రభుత్వ పాఠశాలలకు ఆకస్మిక తనిఖీ



మనప్రజాప్రతినిధి//మేడ్చల్:మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఐఏఎస్ టీఎంఆర్ఈఐఎస్ బాలికల పాఠశాలలు ఉప్పల్, మల్కాజిగిరి పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీమతి జి.కాంతమ్మ పాల్గొన్నారు.సందర్శన సందర్భంగా అదనపు కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు,వసతి గృహాలు, భోజనశాల, వంటశాల, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రత, విద్యార్థులకు కల్పించిన ఇతర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగానిర్వహిస్తున్నందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బందినిఅభినందించారు.అనంతరం విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించిన అదనపు కలెక్టర్ వారి విద్యాభ్యాసం, లక్ష్యాలు, భవిష్యత్ ఆశయాల గురించి తెలుసుకొని వారిని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. క్రమశిక్షణ, కష్టపడి చదవడం, సమయపాలన ద్వారా జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా పదో తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థినులకు మెరిట్ అవార్డులు అందజేసి అభినందించారు.అలాగే ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, స్కూల్ కిట్‌లు తదితర విద్యా సామగ్రిని 5వతరగతినుండి10వ ఇంటర్మీడియట్ విద్యార్థులకు పంపిణీ చేశారు.అదనపు కలెక్టర్ విద్యార్థినులతో కలిసిమధ్యాహ్న భోజనం చేసి, భోజన నాణ్యత, మెనూ, వంటశాల పరిశుభ్రత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యంగా ఉండేలా నిరంతరం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులనుఆదేశించారు.విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యతో పాటు క్రీడలు కూడా జీవితంలో ఎంతో ముఖ్యమైనవని, శారీరక దృఢత్వం,మానసిక వికాసం,నాయకత్వ లక్షణాలు,ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొని సమగ్ర వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీమతి జి. కాంతమ్మ , పాఠశాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# రెండేళ్ల హైడ్రా ప్రస్థానం నగర రక్షణకు కొత్త దిశ

- 3,325 ఎకరాల ప్రభుత్వ భూమికి రక్షణ
- గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణతో వరదల నియంత్రణ
- రూ.1.50 లక్షల కోట్ల ప్రజా ఆస్తుల పరిరక్షణ
- సుస్థిర హైదరాబాద్ నిర్మాణమే లక్ష్యం






జూలై 28 (మనప్రజాప్రతినిధి): నగరాన్ని వరదలు, అక్రమ ఆక్రమణలు, జలవనరుల విధ్వంసం నుంచి రక్షించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పరిరక్షణ సంస్థ (హైడ్రా) రెండేళ్ల ప్రస్థానంలో గణనీయమైన ఫలితాలు సాధించింది. 2024 జూలై 19న ఏర్పాటైన హైడ్రా ఇప్పటివరకు 3,325 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణల నుంచి స్వాధీనం చేసుకుంది. దీని విలువ సుమారు రూ.1.50 లక్షల కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. చెరువులు, వాగులు, నాలాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు నగరాన్ని సుస్థిర అభివృద్ధి దిశగా తీసుకెళ్లే చర్యలను హైడ్రా చేపడుతోంది. వేగంగా విస్తరిస్తున్న నగరంలో చెరువుల ఆక్రమణలు, నాలాల కుదింపు, ప్రణాళిక లేని నిర్మాణాల కారణంగా వరదలు, నీటి ఎద్దడి వంటి సమస్యలు తీవ్రరూపం దాల్చాయి. ఒకప్పుడు సహజ వరద నియంత్రణ వ్యవస్థగా పనిచేసిన గొలుసుకట్టు చెరువుల వ్యవస్థ దెబ్బతినడంతో వర్షాకాలంలో స్వల్ప వర్షానికే అనేక ప్రాంతాలు జలమయమవుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు హైడ్రా చెరువుల పునరుద్ధరణ, నాలాల విస్తరణ, వర్షపు నీటి సహజ ప్రవాహ మార్గాల పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి సారించింది.మొదటి దశలో బతుకమ్మకుంట, నల్లచెరువు, బమృకున్‌ఉద్‌దౌలా చెరువు, తమ్మిడికుంట, సున్నం చెరువు, ఉప్పల్ నల్లచెరువు సహా ఆరు చెరువులను అభివృద్ధి చేసింది. ప్రస్తుతం మరో 14 చెరువుల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయి. నగర నాలుగు దిక్కుల్లో అంబీర్ చెరువు, ఫాక్స్ సాగర్, అమీన్‌పూర్ పెద్ద చెరువు, సరూర్‌నగర్ పెద్ద చెరువులను మినీ ట్యాంక్‌బండ్‌లుగా తీర్చిదిద్దే పనులు కూడా చేపట్టింది. చెరువుల వద్ద పార్కులు, నడక మార్గాలు, బహిరంగ వ్యాయామ కేంద్రాలు, చిన్నారుల ఆట స్థలాలు ఏర్పాటు చేస్తూ వాటిని ప్రజలకు ఉపయోగపడే జీవన ప్రదేశాలుగా అభివృద్ధి చేస్తోంది. హైడ్రా చేపట్టిన చర్యలతో నగరంలోని పలు ప్రాంతాల్లో వరద ముప్పు గణనీయంగా తగ్గినట్లు అధికారులు తెలిపారు. అమీర్‌పేట, కృష్ణానగర్, ప్యాట్నీ, శ్రీరాంనగర్, తమ్మిడికుంట, గురునాథ్ చెరువు, ఖాజాగూడ చెరువు తదితర ప్రాంతాల్లో నాలాల పూడిక తొలగింపు, ఆక్రమణల నివారణ, నీటి ప్రవాహ మార్గాల పునరుద్ధరణ ద్వారా వర్షపు నీరు సాఫీగా వెళ్లే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. గతంలో వరదలతో ఇబ్బందులు ఎదుర్కొన్న వేలాది కుటుంబాలకు ఈ చర్యలతో ఉపశమనం లభించిందని వివరించారు.అక్రమ ఆక్రమణల నిర్మూలనలో భాగంగా ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, నాలాలు, రహదారులు, ప్రజావసరాలకు కేటాయించిన భూములను హైడ్రా తిరిగి స్వాధీనం చేసుకుంది. ఇందులో 2,665 ఎకరాల ప్రభుత్వ భూమి, 454.11 ఎకరాల చెరువు భూమి, 90.39 ఎకరాల పార్కుల భూమి, 25.37 ఎకరాల నాలాలు, 62.18 ఎకరాల రహదారులు, ఫుట్ పాత్‌లు, 26.31 ఎకరాల ప్రజావసరాల భూములు ఉన్నాయి. ఐలాపూర్, గాజులరామారం, కొండాపూర్, పీర్జాదిగూడ, సికింద్రాబాద్ కంటోన్మెంట్, బహదూం ఁగూడ, రాయదుర్గం తదితర ప్రాంతాల్లో భారీ స్థాయిలో ప్రభుత్వ భూములను కాపాడినట్లు అధికారులు వెల్లడించారు. నగరాన్ని వరదల నుంచి రక్షించడం, జలవనరులను పరిరక్షించడం, ప్రజా ఆస్తులను కాపాడడం, పర్యావరణ సమతుల్యతను నెలకొల్పడం వంటి లక్ష్యాలతో హైడ్రా తన కార్యాచరణను కొనసాగిస్తోంది. గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణ, ప్రభుత్వ భూముల పరిరక్షణ, పచ్చదనం పెంపు, ప్రజా అవసరాల కోసం భూముల వినియోగం వంటి కార్యక్రమాల ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితమైన, సుస్థిరమైన హైదరాబాద్‌ను అందించాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి పాటించాలి




మనప్రజాప్రతినిధి//అల్లాదుర్గం:మెదక్ జిల్లా అల్లాదుర్గ్ మండలం ముస్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" ట్రాఫిక్ అవగాహన కార్యక్రమానికి ఏసీపీ మల్కాజిగిరి కమిషనరేట్ ట్రాఫిక్ త్రిముల్ఘెర్రీ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ జి. శంకర్ రాజు మెదక్‌జిల్లా, అల్లాదుర్గ్ మండలం, ముస్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" ట్రాఫిక్ అవగాహన కార్యక్రమానికి అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.విద్యార్థులు ఫుట్‌పాత్‌లపై నడవడం, జీబ్రా క్రాసింగ్‌ల ద్వారా మాత్రమే రోడ్లు దాటడం, ట్రాఫిక్ సంకేతాలను పాటించడం, రోడ్లపై అప్రమత్తంగా ఉండడం, చట్టబద్ధమైన వయస్సు రాకముందు వాహనాలు నడపకూడదని సూచించారు.అదేవిధంగా తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించేలా, నాలుగు చక్రాల వాహనాల్లో సీటు బెల్ట్ వినియోగించేలా, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా, మద్యం సేవించి వాహనాలు నడపకుండా అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.ప్రతి విద్యార్థి లి"ట్రాఫిక్ సేఫ్టీ అంబాసిడర్"లిగా మారి కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ఉపాధ్యాయులు సంజీవయ్య, జనార్ధన్, ఆంజనేయులు, శ్రీకాంత్, సంతోష్, రాధిక, యాదయ్య మిగతా ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై ఇచ్చిన సందేశాన్ని అభినందించారు.



# యంగ్ ఇండియా స్కూల్ కొండపాకలో నిర్మించాలి



మనప్రజాప్రతినిధి// కొండపాక:తెలంగాణ ప్రభుత్వం రూ.200 కోట్లతో నిర్మించిన యంగ్ ఇండియా స్కూలు ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా, కచ్చితంగా కొండపాక లోని నిర్మించాలంటూ గత పది పదిహేను రోజుల నుండి మండల వ్యాప్తంగా అఖిలపక్ష నాయకులు, మేధావులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉధృతంగా రాస్తారోకోలు, ధర్నాలుచేస్తూ,బందులు పాటిస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మంగళవారం రోజు అఖిలపక్ష నాయకులు హైదరాబాద్ వెళ్లి విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కి,రాష్ట్ర ముఖ్యమంత్రి పేషీ కి వినతి పత్రం అందించారు. స్కూల్ కొండపాకలోనే నిర్మించాలంటూ, ఇక్కడి నుండి వేరే మండలానికి స్కూల్ ను తరలించే ప్రయత్నాలు మానుకోవాలని, త్వరిత గతిన స్కూల్ నిర్మాణ పనులు మొదలు పెట్టాలని ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా ను కలిసి వినతి పత్రం అందించిన సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ కొండపాక నుండి స్కూల్ ను తరలిస్తున్నట్టు ప్రభుత్వం ఇప్పటివరకు ప్రకటించలేదని, వీలైనంత త్వరగా పనులు మొదలు పెట్టేందుకు కృషి చేస్తామన్నారు.

# హనుమాన్ చాలీసా పారాయణంలో రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ :హనుమాన్ చాలీసా పారాయణం అందరికీ శ్రేయస్కరం మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సదాచారి గురుస్వామి ఆధ్వర్యంలో మూడవ రోజు నిర్వహిస్తున్న హనుమాన్ చాలీసా కార్యక్రమానికి జవహర్ నగర్ నగరపాలక సంస్థ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఐదు రోజులు ప్రతిరోజు 108 హనుమాన్ చాలీసా పారాయణాలు చేయాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమం జవహర్ నగర్ ప్రాంతంలో ఉన్న ప్రజలందరికీ ఎంతో శ్రేయస్కరమని అన్నారు.ఈ కార్యక్రమానికి వర్షం కారణంగా అంతరాయం కలిగినప్పటికీ హనుమాన్ చాలీసా పారాయణాన్ని సదా చారి గురుస్వామి వారి బృందం నిరాశ నిస్పృహలకు గురి కాకుండా ఉత్సాహంగా చాలీసా పారాయణాన్ని కొనసాగించడం ఎంతో గర్వించదగ్గ విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రమేష్ చారి, విజయ్,మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కనబడుటలేదు కేసు నమోదు చేసిన చేగుంట పోలీసులు

మనప్రజాప్రతినిధి//మెదక్ జిల్లా:మసాయిపేట్ మండలం, నడిమి తండా కు చెందిన మాలోత్ చింటూ (19 ) పుట్టు మూగ, చెవిటి, మానసిక వైఖల్యం గలవాడు సోమవారం ,సాయంత్రం 5 గంటలకు వెనుక తండా లో తూప్రాన్ నుండి తాండకు తీసుకు వచ్చిన స్కూల్ బస్సు లో ఎక్కి,పెద్ద శివనూర్ బస్ స్టాప్ వద్ద దిగి,,అక్కడి నుంచి కనిపించట్లేదు. అతను ఆచూకీ కోసం బంధువులు చుట్టుపక్కల, ఎంత వెతికిన కనిపించకపోవడంతో మంగళవారం తండ్రి సంగ్య ఫిర్యాదు మేరకు చేగుంట యస్ ఐ 2, బిక్య నాయక్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు,ఇతని గురించి ఎవరికైనా అచోకి తెలిసినచో చేగుంట ఎస్ఐ 2, భీక్య నాయక్( 8712581724 )కి,సమీప పోలీస్ స్టేషన్ లో తెలుపగలరని అన్నార



## చింతల శోభారాణి దశదిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పల్లా

మనప్రజాప్రతినిధి//జనగామ: జనగామనియోజకవర్గం. జనగామలోని భ్రమరాంబ ఫంక్షన్ హాల్ లో మంగళవారం నిర్వహించిన పట్టణ బీఆర్ఎస్ నాయకుడు చింతల రవీష్ రెడ్డి,తల్లి చింతల శోభారాణి,దశదిన కర్మ కార్యక్రమంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే,చింతల శోభారాణి,చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం రవీష్ రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.



## కరపత్రికను పులిమామిడి రాజుకు అందించిన సంఘం సభ్యులు

సదాశివపేట, మండల్// (మన ప్రజాప్రతినిధి): సదాశివపేట పట్టణంలోని మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 31న మొదటి సారిగా నిర్వహించనున్న సామూహిక బోనాల మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన కరపత్రికను సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి పులిమామిడి రాజుకు సంఘం సభ్యులు అందజేసి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. దీనికి పులిమామిడి రాజు స్పందించి, వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ తేది 31-07-2026 శుక్రవారం ఉదయం 10:00 గంటలకు మున్నూరుకాపు సంఘ భవనము ఎన్మెపల్లి రోడ్డు నుండి సామూహిక బోనాల ఊరేగింపు వైభవంగా ప్రారంభమవుతుందని తెలిపారు. అనంతరం అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. దర్శన కార్యక్రమం అనంతరం సంఘ భవనంలో మహా ప్రసాదం, భోజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ మహోత్సవంలో మున్నూరుకాపు కులబాంధవులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం సభ్యులు కోరారు. ఇట్టి కార్యక్రమంలో సంఘం అధ్యక్షులుసిద్దాపురం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వెంకటేశం, గంట శివయ్య,అలుగోలు శ్రీనివాస్, సతీష్, శంకర్, చీలం సురేష్, ఖర్చర్ల నరేష్, చెప్యాల అనిల్, కాసాల శ్రీనివాస్, రాము, గంట శేఖర్ మొదలగు వారు పాల్గొన్నారు.



## అధ్యయన పుస్తకాల విరాళనం

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎం.డి. ఖాదర్ బాబా సమక్షంలో జిల్లా కేంద్ర గ్రంథాలయానికి జేఈఈ ఐఐఐటీ ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల ప్రయోజనార్థం కోసం జేఈఈ మెయిన్స్ , జేఈఈ అడ్వాన్స్ ఐఐటీ మరియు ఇతర ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన విలువైన అధ్యయన పుస్తకాలను తుమ్మా గణేష్ సాయి జిల్లా కేంద్ర గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు . ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా మాట్లాడుతూ ఐఐటీ ఢిల్లీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ( సి యస్ ఇ ) లో ప్రవేశం పొందిన తుమ్మా గణేష్ సాయి , ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్గా విధులు నిర్వహిస్తున్న తుమ్మా ధరణి కుమార్ , కుమారుడు అని పేర్కొంటూ తన విజయానికి ఉపయోగపడిన అధ్యయన పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయానికి విరాళంగా అందించడం అభినందనీయమని తెలిపారు . జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాల సేకరణను నిరంతరం విస్తరిస్తున్నామని , జేఈఈ , ఐఐటీ , ఎన్ఐటీ , ఐఐఐటీ తదితర ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని చైర్మన్ పేర్కొన్నారు . ఉన్నత విద్యలో విజయాలు సాధించిన విద్యార్థులు తమకు ఉపయోగపడిన పుస్తకాలను గ్రంథాలయాలకు విరాళంగా అందించి , భావితర విద్యార్థులకు ప్రేరణగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తుమ్మా ధరణి కుమార్ స్వయంగా పాల్గొని తన కుమారుడు తుమ్మా గణేష్ సాయితో కలిసి అధ్యయన పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు అందజేశారు . ఈ సందర్భంగా చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా , తుమ్మా గణేష్ సాయిని అభినందించి ఆయన ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు . అలాగే తుమ్మా ధరణి కుమార్‌ను అభినందిస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా విలువైన అధ్యయన పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయానికి విరాళంగా అందించిన వారి కుటుంబ సేవాభావాన్ని కొనియాడారు . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధికారులు , సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు



## నీట్ విద్యార్థుల ఆత్మహత్యలన్నీ కచ్చితంగా ప్రభుత్వ హత్యలే సిపిఐ

నేరేడుచర్ల //(మనప్రజాప్రతినిధి దినపత్రిక ): నీట్ విద్యార్థుల ఆత్మహత్యలు కేంద్ర ప్రభుత్వ హత్యలేనని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణ సిపిఐ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నీట్ రద్దు వల్ల కలత చెంది ఆత్మహత్య చేసుకొని అమరులైన 23 మంది విద్యార్థులకు కొవ్వొత్తులతో సాయంత్రం నివాళులర్పించి వారి ఆశయాలను సాధిస్తామని నినాదాలు చేశారు. నీట్ మరో విద్యార్థిని కూడా ఆత్మహత్య చేసుకుందని కేంద్రపాపం ఎందరిని బలి తీసుకుంటుందో తెలియదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యార్థి మృతులకు రూ. కోటి పరిహారంఇవ్వాలని, దేశవ్యాప్తంగా ఉద్యమంలో పాల్గొన్న యువకులు విద్యార్థులపై కేసులు ఎత్తివేయాలన్న డిమాండ్లకు అంగీకరించిన కేంద్రం బీహార్ బెంగాల్ అస్సాం తదితర రాష్ట్రాల్లో విద్యార్థులపైఎఫ్ఐఆర్ నమోదు చేసిఅరెస్టు చేయటం దారుణం అన్నారు. రేపటిలోగాకేసులను ఎత్తేయకపోతే మళ్లీ ఉద్యమిస్తామని సీజెపి అల్టిమేట్ ఇచ్చిందని,ఇచ్చిన హామీలన్నీ చిత్తశుద్ధితో అమలు చేయాలని, విద్యా వ్యవస్థను పూర్తిస్థాయిలో ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. . కేంద్రం నిరుద్యోగ యువకులు విద్యార్థులపై కక్షపూరిత వైఖరిని అనుసరించటం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం దారుణం అన్నారు. హామీలను అమలు చేయకుంటే మళ్లీ ఉద్యమం తప్పదని పార్టీ పూర్తిస్థాయిలో మద్దతు ఇచ్చి పోరాడుతుందన్నారు. సిపిఐ నేతలు మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజువెంకటే ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు పరికె భరత్ బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్ శ్రీపాద శ్రీనివాసచారి ఏఐఎస్ఎఫ్ మరియు ఏఐవైఎఫ్ నాయకులు సూర్య తేజ అరవింద్ గౌతం కొడకండ్ల వేణు చారి కడివెండి రామకృష్ణ చారి కన్నెగంటి రవి సంజయ్ చరణ్ జాఫర్ సుమంత్ పాశం వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## మాతృస్మృతికి మానవతా నివాళి..

మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ :విద్యార్థులకు డిక్షనరీలు,పండ్ల పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు చంటి. జనగామ నియోజకవర్గం. మాతృమూర్తి జ్ఞాపకాన్ని సేవా కార్యక్రమాలతో చిరస్థాయిగా నిలబెట్టాలనే సంకల్పంతో బీఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్,మాజీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి తన మాతృమూర్తి మాంగోలు పుష్ప ద్వితీయ వర్ధంతి సందర్భంగా చంటి కుటుంబ సభ్యులు పెద్దమ్మగడ్డ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు డిక్షనరీలు,స్టీల్ ప్లేట్లు,పండ్లు పంపిణీ చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ,మంగోలు పుష్ప జీవితాంతం సేవా భావంతో ప్రజలకు అండగా నిలిచారని,ఆమె ఆశయాలను కొనసాగించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మంగోలు చంటి తెలిపారు. విద్యార్థుల చదువుకు తోడ్పడేలా డిక్షనరీలు అందజేయడంతో పాటు,వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్లేట్లు,పండ్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ,విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించే ఇటువంటి సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని అన్నారు. విద్యార్థులు కూడా పంపిణీ చేసిన సామగ్రిని ఆనందంగా స్వీకరించి మంగోలు చంటి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు,పార్టీ కార్యకర్తలు,పాఠశాల ప్రధానో పాధ్యాయులు,ఉపా ధ్యాయులు,విద్యార్థులు,గ్రామస్థులు పాల్గొన్నారు.




## బలమైన శ్రామిక వర్గ పోరాటాలను నిర్మించాలి

మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ :జనగామ నియోజకవర్గం. నాడు భూమికోసం,భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన నిరాడంబర జీవి,త్యాగధనుడు,ఆదర్శ కమ్యూనిస్టు,మాజీ శాసన సభ్యులు అమరజీవి ఏసి రెడ్డి నరసింహారెడ్డి అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. మంగళవారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల లోని వాసవి గార్డెన్ లో ఏసిరెడ్డి నరసింహారెడ్డి, ముప్పై ఐదవ వర్ధంతి సభ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా హాజరైన చుక్క రాములు మాట్లాడుతూ ఏసి రెడ్డి నరసింహారెడ్డి జీవితం జీవిత చరమాంకం వరకు పీడిత ప్రజల విముక్తి కోసం,నైజాం రజాకార్ సైన్యాలను,భూస్వాములను ఎదిరించి పోరాడుతున్న ఆ పోరాటంలో తుపాకీ తూటాలకు గురైనా వెనుదిరిగి చూడకుండా పోరాడిన పోరాట యోధులు ఏసి రెడ్డి నరసింహారెడ్డి అని కొనియాడారు. ఎసి రెడ్డి,ఆశయ సాధన కోసం బలమైన శ్రామిక వర్గ ప్రజా ఉద్యమాలు నిర్మించడం ద్వారానే ఆయనకు ఘన నివాళులు అర్పించిన వారమవుతామని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలపై దాడులు చేస్తూ కార్మికులు ప్రజల హక్కులను హరించి వేస్తుందని కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడుదారులు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్పులు చేసి శ్రమ దోపిడీకి గురయ్యే విధంగా లేబర్ కోడ్లు రూపొందించారని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని పేదలకు దూరం చేసే విధానాన్ని అనుసరిస్తూ ఉపాధిని హరించే విధంగా చట్టాన్ని మార్చారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేషన్ శక్తులకు అప్పగించే విధంగా విధానాలు చేపడుతూ పేదలపై భారాల మోపుతున్నారని నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి పేదలపై భారాలు వేస్తున్నారన్నారు. అవినీతి,కుల,మతం,ప్రాంతం పేరుతో ప్రజలను విభజించి అనైక్యతను సృష్టిస్తున్నారని,దేశ ఐక్యతకు ఇది విఘాతం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని,లౌకిక వ్యవస్థను ధ్వంసం చేస్తూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగం,పేదరికం, రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేక యువత తన భవిష్యత్తు నిర్దోషించుకోలేక అగమ్య గోచరంగా మారిందని దీనికి కేంద్రం ఆర్థిక విధానాలే కారణమన్నారు. పెట్టుబడుదారులు, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఢిల్లీ ఉద్యమం యువత ఆగ్రహాన్ని చూస్తే కేంద్ర ప్రభుత్వం యొక్క అసమర్థత అర్థమవుతుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తూ మాటల గారడి చేస్తున్నారు తప్ప ప్రజలకు ఓరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. పేదలకు ఇండ్లు,ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా పేదలు వేసుకున్న గుడిసెలను కూల్చివేసి నిలువ నీడ లేకుండా చేస్తున్నారని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గ్రామ గ్రామాన ఏసిరెడ్డి నర్సింహారెడ్డి గారి స్ఫూర్తితో ఆనాటి పోరాట ఫలాలు పేదలకు దక్కే విధంగా బలమైన ప్రజా పోరాటాలు నిర్మించాలని ప్రజలకు అండగా సమస్యల పరిష్కారాం కోసం ప్రజా ఉద్యమాలు చేపట్టాలని ఎసిరెడ్డి గారి త్యాగం, నీరాడంభరత,వారి పోరాట పటిమ నేటి యువతకు ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం చేర్యాల రూరల్,చేర్యాల పట్టణం,కొమరవెల్లి, మద్దూరు,దూల్మిట్ట మండలాల పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు జరిగాయి.. భారత కమ్యూనిస్టు ఉద్యమ విశిష్టత పాఠ్యాంశాన్ని సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రమేష్ బోధించారు. ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి,రాళ్ళబండి శశిధర్,శెట్టిపల్లి సత్తిరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో,ఆలేటి యాదగిరి,బండ కింది అరుణ్ కుమార్,తాడూరి రవీందర్,అత్తిని శారద,చొప్పరి రవికుమార్,జాలిగపు శిరీష,బద్దిపడగ కృష్ణారెడ్డి,చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు,మద్దూరు మండలం పార్టీ కార్యదర్శి ఎండి షఫీ,దూలిమిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు,చుంచనకోట సర్పంచ్ గొర్రె శ్రీనివాస్, చేర్యాల పట్టణ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎస్ డి ఇబ్రహీం,ఇప్పకాయల శోభ,నక్కల లావణ్య,పోలోజు శ్రీహర్,ఆముదాల రంజిత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




## నేరేడుచర్లలో ఘనంగా వనమహోత్సవం

నేరేడుచర్ల,//మన ప్రజాప్రతినిధిదినపత్రిక ): పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని 7వ, 8వ వార్డుల్లో మంగళవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కొనతం వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించినప్పుడే వనమహోత్సవం సార్థకమవుతుందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ చిన్నబోయిన నాగరాజు మాట్లాడుతూ హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డులో విస్తృతంగా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి,మున్సిపల్ కౌన్సిలర్లు మరియు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

మనప్రజాప్రతినిధి//చేర్యాల,జనగామ:నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులునాగపురి కిరణ్ కుమార్ గౌడ్ జనగామ నియోజకవర్గం. చేర్యాల మండలం, గుర్జకుంట గ్రామ నిరుపేద దళిత సామాజిక వర్గ కుటుంబానికి చెందిన దర్శనం అనసూయ కు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా,గ్రామశాఖ అధ్యక్షుని ద్వారా విషయం తెలుసుకున్న నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ వెంటనే బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మరియు భువనగిరి ఎంపీ చామల.కిరణ్ కుమార్ రెడ్డి,దృష్టి కి తీసుకురాగా,తక్షణం స్పందించి(2,50,000)రెండు లక్షల యాభై వేల రూపాయలు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు చేయించడం జరిగింది.ఇట్టి మంజూరు పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ బాధితురాలికి ఆసుపత్రిలో అందజేశారు.



# శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవంలో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు

సదాశివపేట, మండల్ //(మనప్రజా ప్రతినిధి):సదాశివపేట పట్టణంలోని పాతకేరిలో సుమారు 200 సంవత్సరాల క్రితం స్వయంభువుగా వెలసిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవాలయం భక్తుల విశ్వాసానికి ప్రతీకగా దినదినాభివృద్ధి చెందుతోంది. భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా కొలువై ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రతి సంవత్సరం ఆషాఢ మాసం తొలి మంగళవారం సందర్భంగా బోనాల మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం ఆనవాయితీ.ఈ సందర్భంగా దేవాలయ అధ్యక్షులు తంగడపల్లి మనోహర్ గౌడ్, కళావతి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెడ్ అభ్యర్థి పులిమామిడి రాజు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. తదనాంతరం అధ్యక్షులు మనోహర్ గౌడ్ మాట్లాడుతూ ఈ పౌర్ణమ తరువాత అన్ని కులసంఘాల వారు ఇక్కడ అమ్మవారికి బోనాలు సమర్పిస్తారని ప్రతి సంవత్సరం భక్తులు పెద్ద సంఖ్యలో ఇక్కడికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుంటారని వారు తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు సి.హెచ్. శ్రీనివాస్ గౌడ్, నాగులపల్లి సర్పంచ్ శివన్న, పద్మ మాణిక్యం, జగదీశ్వర్, పొన్న రాములు, పండల జగన్నాథం, మాదాసు రాజు, పరమ దాసు, సోమ శంకర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, గౌడ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# నేరాల చేదనలో మరింత కీలకమైన భాధ్యతలు నిర్వర్తించాలి పోలీస్ కమిషనర్

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంనేరాల గుర్తింపు విషయంలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ మరింత సమర్థవంతంగా పని చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. మంగళవారం నగరంలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్..నేరాలు, దొంగతనాలు, దోపిడీలు తదితరాలను గుర్తించడంలో దర్యాప్తు అధికారులకు అందిస్తున్న సహాయాన్ని, పాత నేరస్థుల కదలికలకు సంబంధించి ముందస్తు సమాచార సేకరణలో సీసీఎస్ పోలీసుల పనితీరును స్వయంగా పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... నేరాల చేదనలో కీలకంగా వ్యవహరించే సీసీఎస్‌ను పటిష్ఠ పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. అంతేకాక ప్రాపర్టీ రికవరీపై సీసీఎస్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వివిధ రకాలైన నేరాల అదుపునకు అందుబాటులో ఉన్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దర్యాప్తు వేగవంతం చేయడానికి క్రైమ్ బృందాల ఏర్పాటుపై దృష్టి పెట్టాలాని ఆదేశించారు.



# క్విట్ కార్పొరేట్,జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల, జనగామ:సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి.జనగామ నియోజకవర్గం. కార్మికుల,రైతుల,వ్యవసాయ కూలీల,వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న కేంద్రంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వ విధానాలను రద్దు చేయాలని,దేశ సంపదను రోజురోజుకు దోచుకుంటున్నా కార్పొరేట్ ప్రైవేటీకరణ అనుకూల విధానం రద్దు చేయాలని ఆగస్టు పదవ తేదీన దేశవ్యాపితంగా మండల కేంద్రాలలో జరిగే క్విట్ కార్పోరేట్, జైల్ బరో,కార్యక్రమంలో భాగంగార్యాలీలు,ధర్నాలను జయప్రదం చేయాలని వేల సంఖ్యలో రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు పాల్గొనాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శెట్టిపల్లి సత్తిరెడ్డి కోరారు.బుధవారం రోజున సిఐటియు, రైతు,వ్యవసాయ కార్మిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆముదాల నర్సిరెడ్డి,గూండ్ర రవీందర్ ల అధ్యక్షతన చేర్యాల మండల సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో శెట్టిపల్లి సత్తిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ నేడు దేశంలో నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే విధానాన్ని వేగవంతం చేస్తూ లేబర్ చట్టాల రద్దుచేసి వీటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తూ కార్మికుల స్వేచ్ఛను హరిస్తూ పని గంటలను పెంచుతూ కనీస వేతనాలను కుదించే ప్రయత్నం చేస్తూ నయా వెట్టి చాకిరినీ కార్మికులతో చేయిస్తున్నాడని,మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సవరణ బిల్లును తెచ్చి మహాత్మా గాంధీ పేరును తొలగించి విబిజీ రాంజీ అనే పేరుతో కొనసాగిస్తూ కేంద్రం నుండి వచ్చే నిధులను తగ్గించి వేసి రాష్ట్ర ప్రభుత్వం పైన భారం మోపుతూ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నాడని,రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధరను కల్పించకుండా యూరియా అందుబాటులో లేకుండా చేస్తూ పురుగుమందులను ఎరువుల ధరలను విపరీతంగా పెంచి స్వేచ్ఛ




# నాణ్యతా ప్రమాణాలతో ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలి

మనప్రజాప్రతినిధి// సూర్యాపేట జిల్లా:కోదాడ ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ప్రజా సంక్షేమలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఇందులో భాగంగానే కోదాడ 100 పడకల అసూపత్రిని నిర్మిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మంగళవారం కోదాడ ఏరియా అసూపత్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోదాడ 100 పడకల ఆసుపత్రిని నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలలో రాజీ పడొద్దని నాణ్యతలో ఏమైనా తేడాలు ఉంటే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు ఇబ్బంది కలగకుండా మెట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాల న్నారు. ఆస్పత్రికి సరిపడా పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా అన్నారు. ఆసుపత్రుల్లో గర్భిణిలకు సాధారణ ప్రసవం జరిగేలా చుడాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, ఆస్పత్రి సూపర్డెంట్ దశరథ నాయక్, తహసిల్దార్ సంతోష్ కిరణ్ , డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్త్రీ నిధి రుణాల లావాదేవీలు పూర్తిగా డిజిటల్ పద్ధతిలోనే జరగాలి...

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ నూరు శాతం రుణ రికవరీ లక్ష్యంగా సెర్ప్, మెప్మా, స్త్రీ నిధి సిబ్బంది పనిచేయాలి స్త్రీ నిధి కమిటీ సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్ ఖమ్మం మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెంది, తమ ఆదాయాన్ని పెంచుకునేలా సకాలంలో రుణాలను అందిస్తూ, నూరు శాతం రికవరీ సాధించేలా స్త్రీ నిధి, సెర్ప్, మెప్మా సిబ్బంది పూర్తి సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్త్రీ నిధి కమిటీ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో సిబ్బంది మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేకుండా పరస్పరం అందుబాటులో ఉంటూ మహిళా సంఘాలను బలోపేతం చేయాలని అన్నారు. రుణాల పంపిణీ, రికవరీ ప్రక్రియలో వెనుకబడిన సిబ్బంది పనితీరును అదనపు కలెక్టర్ సమీక్షించారు. క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. వచ్చే నెల నాటికి రికవరీ శాతం ఖచ్చితంగా 60 శాతానికి చేరాలని, రాబోయే సమావేశంలో ప్రగతిని తానే స్వయంగా సమీక్షిస్తానని అన్నారు.'మన స్త్రీ నిధి' యాప్ ద్వారానే రికవరీ స్త్రీ నిధి రుణ రికవరీ ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా సాగడానికి మరియు నిధులు ఎక్కడా దుర్వినియోగం కాకుండా ఉండేందుకు రికవరీ మొత్తాన్ని పూర్తిగా 'మన స్త్రీ నిధి' యాప్ ద్వారానే సేకరించాలని ఆదేశించారు. యాప్‌పై ప్రతి ఎస్.హెచ్.జి (ఎస్ హెచ్ జీ) మహిళకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం పట్టణాలలో వార్డుల వారీగా, గ్రామాల్లో వీఓ (వీవోల) వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, మహిళల మొబైల్స్‌లో యాప్ డౌన్‌లోడ్ చేయించి, రికవరీ చేసే విధానాన్ని డెమో పద్ధతిలో వివరంగా వివరించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఓ శ్రీరామ్ మాట్లాడుతూ, గ్రామ సంఘాల్లో స్త్రీ నిధి రికవరీ నిధులను సొంతానికి వాడుకుంటూ దుర్వినియోగానికి పాల్పడిన వీఓఏ లపై చట్టపరమైన కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి రికార్డులను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సమీక్షా సమావేశంలో మెప్మా పీడీ, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ జి. రవీందర్ నాయక్, మెప్మా డీఎంసీ, ఏడీఎంసీ, టీఎంసీ, ఐదు టీఎల్ఎఫ్ మెప్మా సిబ్బంది, 20 మండలాల ఏపీఎంలు, స్త్రీ నిధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఐటీ కోర్, సైబర్ సెల్ విభాగాలను సందర్శించి డిజిటల్ పోలీసింగ్ వ్యవస్థలపై సమీక్ష

మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయ పరిష్కారానికి కృషి చేయాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటీ కోర్, సైబర్ సెల్ విభాగాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సందర్శించి డిజిటల్ పోలీసింగ్‌కు సంబంధించిన కీలక వ్యవస్థల పనితీరు, పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సీసీటీఎన్ఎస్, ఈ-సాక్ష్య, సీఈఐఆర్ పోర్టల్, నాట్‌గ్రిడ్ వ్యవస్థలను నిర్వహిస్తున్న సిబ్బందితో విడివిడిగా సమావేశమై ఆయా విభాగాల పనితీరు, పెండింగ్ అంశాలు, సాంకేతిక సమస్యలు, డేటా నమోదు, సేవల అమలుపై సమీక్షించారు. కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, కేసుల సమాచారాన్ని సకాలంలో నమోదు చేయాలని సూచించారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్ల గుర్తింపు, బ్లాక్ చేయడం, రికవరీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. నాట్‌గ్రిడ్/గాండీవా వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగిస్తూ సమాచార విశ్లేషణ ద్వారా నేరాల నియంత్రణ, దర్యాప్తులో మెరుగైన ఫలితాలు సాధించేలా పనిచేయాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాలపై వచ్చిన ఫిర్యాదులపై తక్షణ స్పందన, బాధితుల డబ్బు రికవరీ, పెండింగ్ కేసుల వేగవంతమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు.జిఆర్ఎం, ఎంఆర్ఎం, సమన్వయ, సహాయోగ్ పోర్టల్లను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రజలకు డిజిటల్ అరెస్ట్, సైబర్ మోసాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, దర్యాప్తు నాణ్యతను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అవసరమైన కేసుల్లో బీఎన్ఎస్ సెక్షన్-111 అమలు చేయాలని, అధికారులు, సిబ్బంది నిరంతరం సాంకేతిక శిక్షణ పొందుతూ సైబర్ నేరాల నియంత్రణలో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.అన్ని విభాగాల సిబ్బంది డేటా భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, అధికారిక సమాచారాన్ని గోప్యంగా భద్రపరుస్తూ సైబర్ భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, సైబర్ సెల్ సీఐ జితేందర్, ఐటి కోర్ ఎస్సై గణేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



